# ఓ పోలీసోడి కథలో ఓ రోజు

## రాచకొండ ఉమాకుమార్ శాస్త్రి

ఉదయం ఆరుగంటల సమయం. అది విశాలమైన వీధి. ఆ వీధిలో ఇంకా ఎవరూ లేచినట్లు లేదు. మ్యునిస్పాలిటీ చెత్తకుండీ పక్కన ఓకుక్క-బాగా బ్రతికి రోడ్డు పాలైన కుక్క-అర మూసిన కళ్ళతో పడుకుని ఉంది.

ఆ విశాలమైన వీధి నిశ్శబ్దాన్ని చీల్చుకుంటూ రెండు జతల బూట్ల చప్పుడు మొదలైంది. చప్పుడు చెత్తకుండీకి దగ్గర అయింది. కుక్కకి మెలుకువ వచ్చి గుర్రుగా చూసి చిన్నగా మొరగ బోయింది. కానీ ఆ వస్తున్న వాళ్ల చేతిలో లాఠీల్ని చూసి ఠక్కున నోరు మూసుకుంది. వాళ్లు జంట పోలీసులు.

ఆ వస్తున్న వాళ్లల్లో ఓ పోలీసు గట్టిగా మాట్లాడుతున్నాడు. అతడే పోలీసు రాఘవయ్య. మనిషి కొంచెం లావుగా ఉండి అయిదున్నర అడుగుల పొడవు ఉంటాడు-బూట్లతో కలిపి బొజ్జ, బొర్ర మీసాలు, అను మానించేకళ్లు ఆ కళ్లపైన దట్టమైన కనుబొమ్మలు, నోరు విప్పితే సిగరెట్లు కాల్చడం వలన గారపట్టి పచ్చడిన పళ్లు వీటన్నింటితో మనిషి మహా భయంకరంగా ఉంటాడు. అసలే నలుపు రంగు ఒకటా మరి వేరే చెప్పనఖర లేదు.

ఆ రెండో పోలీసు తీరు చూస్తూ ఉంటే అతను కొత్తగా ట్రాన్స్ఫర్ అయి వచ్చి నట్లు న్నాడు. నెమ్మదిగా ఆ సందు దాటిన తరువాత రాఘవయ్య అన్నాడు.

''ఆ! ఏంమూర్తి, టిఫిన్ చేద్దామా? కడుపు నకనకలాడుతున్నది.''

''నా దగ్గర రూపాయే ఉందండీ! ఏం టిఫిన్ చేస్తాము?'' అన్నాడు మూర్తి.

''అరె డబ్బులెందుకయ్యా? ఫ్రీ మనకి అంతా ఫ్రీ! అదిగో ఆ పక్క సందులోకి వెళ్లి ఎడం చేతివైపు తిరిగితే మొదటి హోటలు మనదే.''

అది ఎలాగ ''మనదో'' తెలియక పోయి నా మూర్తి అనుమానంగా తలూపేడు.

రాఘవయ్యకి ఇద్దరు పిల్లలు. ఇద్దరూ మగ పిల్లలే అవ్వటం వలన కాస్త ధైర్యం. ఒకడికి నరసింహరావు మరొకడికి శ్రీధర్ అని పేరు పెట్టేడు. భార్య పేరు రమణి, అసలు పేరు అప్పలకొండ, కాని పెళ్లి అయ్యాక పేరు మార్చే సుకుంది. కానీ చుట్టాలు 'ఒసేయ్ అప్పలూ' అనే పిలుస్తూ ఉంటారు. రమణి గుణవంతు రాలు, కాస్త నెమ్మదస్తురాలు.

మూర్తికి ఇంకా పెళ్లికాలేదు. చామన ఛాయరంగు. ఇంకా ముదరని ముఖం. మరీ అంత సన్నమూ కాదు అంత లావూ కాదు. ఒక సారి చూస్తే మళ్లీ రెండోసారి చూడాలి అనిపిం చేటట్లుగా ఉంటాడు. మనిషి ఫరవాలేదు.


అసలు వీళ్లు వెళ్తున్నాది సినిమా థియేట రుకి. ఆ రోజే ఓ కొత్తసినిమా ప్రారంభం. ''మాకు ఇద్దరు పోలీసులు తక్కువ అందుకుని మీ స్టేషన్ నుంచి ఓ ఇద్దర్ని పంపించమని ఆ థియేటరు ప్రొప్రైటరు టూటౌన్ పోలీసు వారికి ఫోన్ చేసాడు. అదీ అసలు సంగతి.

'హోటల్ సూపర్ స్టార్' అని పెద్ద పెద్ద అక్షరాలతో బోర్డు కనిపించింది. పక్కనే సూపర్ స్టార్ పాన్ షాప్ కూడా ఉంది. రెండింటికి ఓనర్లు అన్నదమ్ములు.

రాఘవయ్య, మూర్తి ఇద్దరూ హోటలులోకి వెళ్లేరు. అప్పుడే తెరచి అయిదు నిమషాలు అయినట్లుంది. ఓనరు కాష్ కౌంటర్ దగ్గర 'లక్ష్మీదేవి' బొమ్మకీ 'నటశేఖర కృష్ణ' ఫోటోకి ఊదొత్తులు తిప్పి కళ్లుమూస్కొని దండం పెట్టి అలాకొంచెంసేపు ఉన్నాక కళ్లు తెరిచాడు.

ఎదురుగా ఉన్న రాఘవయ్యను చూసి ''నమస్కారం! నమస్కారం!!'' అన్నాడు. ఆ వెనుకగా వస్తున్న మూర్తిని చూసి సంశయంగా 'నమస్కారం' అన్నాడు.

'ఆ! ఏరా రాంబాబు, వ్యాపారం ఎలా ఉంది'' అన్నాడు రాఘవయ్య ఠీవిగా.



పరిచయం

పేరు : రాచకొండ ఉమాకుమార్ శాస్త్రి
జననం : 8.8.67; విశాఖపట్నంలో
చదువు : మిసెస్ ఏ.వి.ఎన్. కళాశాలలో జూనియర్ ఇంటర్
తల్లిదండ్రులు: రాచకొండ రామం, రాచకొండ విశ్వనాధశాస్త్రి




"ఇప్పుడే కదండీ తెరిచాను. మీరు వచ్చారు." అన్నాడు రాంబాబు తగిలిందండీ 'తొలిబోణి అరువుబోణి' అని మనసులో అనుకుంటూ లేని నవ్వు తెచ్చుకుంటూ తరువాత మూర్తివైపు చూసి "కొత్తగా వచ్చారా?" అని అడిగాడు.

"టిఫిను ఏంటి తయారు అయింది" అన్నాడు రాఘవయ్య.

"దోసె, ఇడ్లీ, పూరి తయారయ్యాయి సార్, బోణీ మీదేసార్" అన్నాడు ఓనరు రాంబాబు.

"సరే, అన్నీ రెండేసి ప్లేట్లు పట్టమ్మను, రా! మూర్తి అక్కడ కూర్చుందాం" అంటూ



ఒక బల్లచూపించి అక్కడ కూర్చున్నాడు రాఘవయ్య.

హోటల్ నిండా అన్నీ కృష్ణ స్టిల్స్, కౌబోయ్ డ్రెస్సులో గన్ పట్టుకున్న స్టిల్సు, రకరకాలు ఫోటోలు ఉన్నాయి.

ఎదురుగా మూర్తి కుర్చున్నాడు.

ఈలోపున టిఫిన్ తెచ్చి పెట్టాడు సప్లయరు. ఇద్దరూ తినేసేక రెండు కాఫీ పట్టమ్మన్నాడు రాఘవయ్య.

''అవునండీ కృష్ణ అంటే ఇక్కడ బాగా పిచ్చి అనుకుంటాను'' అన్నాడు గట్టిగా మూర్తి, హోటల్‌నంతా పరిశీలిస్తూ.

వెంటనే రాఘవయ్య ''గట్టిగా అనకు, కృష్ణ గురించి ఏమైనా చెడ్డగా అన్నావో కాఫీలో ఉమ్మేసేస్తాడు, దోసెలో మరేదో కలిపిస్తాడు'' అన్నాడు రాఘవయ్య.

అప్పటికే కొంత మంది కస్టమర్లు వచ్చారు. వాళ్లకి సప్లయ్ చేసి వెళ్తున్న సప్లయరు మూర్తి వైపు అదోలా చూసి వెళ్లాడు.

''చెప్పేనా, ఇక్కడ [illegible] ఒక్కరూ కృష్ణ అభిమానులే. సాయంత్రం కృష్ణ అభిమానులు ఈ హోటలులోనే మీటింగులు పెట్టుకుంటూ ఉంటారు. కృష్ణకి ఉత్తరాల్లో కూడా ఈ హోటల్ ఎడ్రస్ అంతా ఇస్తాడు'' అని చెప్పాడు రాఘవయ్య.

సప్లయరు కాఫీ తెచ్చి బల్లమీద పెట్టి వెళ్లాడు. కాఫీ నురగలతో ఎగిసి పడుతున్నట్లుంది.

మూర్తి కాఫీ నురగని చూసేడు అంతే మరి గ్లాసుకూడా ముట్టుకోలేదు.


అదిచూసి రాఘవయ్య నవ్వి ''ఫరవాలేదు తాగు'' అన్నాడు.

''హబ్బే! ఒద్దండీ కడుపులో తిప్పుతున్నది'' అనేసాడు మూర్తి తిన్న దోసెని తల్చుకుంటూ.

రాఘవయ్య కాఫీ పూర్తి చేసి లేచాడు. మూర్తి కూడా లేచాడు. లేస్తూ ఓసారి కాఫీ వైపు చూసి పీకలు దాకా వచ్చిన వాంతిగుణాన్ని ఆపుకుని రాఘవయ్యతో కాష్‌కౌంటర్ దగ్గరకి వెళ్లేడు.

''ఏంసార్ కాఫీ తాగలేదు, బావులేదా, మరో డబుల్‌స్ట్రాంగ్ కాఫీ తెమ్మంటారా'' అని మొహ మాటానికి అన్నాడు రాంబాబు.

'వద్దువద్దు నాయనా మామూలు స్ట్రాంగు చూస్తేనే ఇలా అనిపించింది ఇంక డబుల్



ఫ్రాంగ్ ఒకటా! ఉన్నదాన్ని ఏలులో లేక పోతున్నాడు కాని మరో దానికి పుస్తేకడతానన్నాడుట ఎవడో అనుకున్నాడు మూర్తి' బయటకు "ఒద్దండి" అనేస్తూ.

"కడుపులో తిప్పుతున్నాదంట, బిల్లు ఎంత అయ్యిందో చెప్పు" అన్నాడు రాఘవయ్య ఇచ్చేస్తానన్నట్టు ఫోజు పెట్టి.

"ఇడ్లీ, ఉప్మా, కాఫీ, మొత్తం అంతా 5.50 అయ్యిందండీ" అన్నాడు రాంబాబు ఎలాగూ ఇవ్వవులే అన్నట్టు ముఖం పెట్టి.

"ఆ మూర్తీ! నీ దగ్గర రూపాయి ఉందన్నావు, ఇలాగ ఇయ్యి నేను తరువాత నీకు ఇస్తాను" అన్నాడు రాఘవయ్య, మూర్తి వెంటనే తీసి ఇచ్చాడు.

"ఇంద ఈరూపాయి ఉంచు బోణీబేరం అన్నావు కాబట్టి ఇదైనా ఇస్తున్నాను లేకపోతే అదీలేదు." అని ఖచ్చితంగా లాఠీదెబ్బలాగ అన్నాడు రాఘవయ్య.

తన ఇబ్బంది కనపడనివ్వకుండా ఆ రూపాయి తీస్కున్నాడు రాంబాబు.

"వస్తాను రాంబాబు" బయటకి వెళ్తూ అన్నాడు రాఘవయ్య వెనకే మూర్తికూడా.

"ఆ మంచిదిసార్!" అని బైటకి అని మనసులోనే పొట్ట చెక్కలవ్వ అనుకున్నాడు రాంబాబు.

రాఘవయ్య, మూర్తి బయటకు వచ్చారు. "మూర్తి! నీ దగ్గర ఏమైనా సిగరెట్లు ఉన్నాయా?" అనడిగాడు రాఘవయ్య.

"లేవండి"

"అయితే ఉండు ఒకసారి" అంటూ రాంబాబు దగ్గరకి వెళ్లేడు. మళ్లీవస్తున్న రాఘవయ్యను చూసి 'మళ్లీ ఎందుకు వస్తున్నావురా ముదనష్టపోడా' అనుకుని బయటకి మాత్రం "ఏంసార్ ఏమైనా మర్చిపోయారా" అని అడిగాడు (నువ్వు మర్చిపోవడం ఏమిటి" ఋషి కమండలం మర్చిపోడు, కృష్ణుడు గోపికలను మర్చిపోడు, బాకీని కాబూలీవాడు మర్చిపోడు, పెళ్లికొడుకు మంగళసూత్రం కడుతున్నప్పుడు మూడోముడి గట్టిగా బిగించడం మర్చిపోడు, అలాగే నువ్వు దేనిని మర్చిపోవు, పోలేవు కూడా' అని మనసులో అనుకుంటూ.)

"నీ దగ్గర ఏవైనా సిగరెట్లు ఉన్నాయా? డౌనూ కిళ్లీకొట్టు ఎందుకు తెరవలేదు. రోజూ ముందు అది తెరచి గానీ హోటల్ తెరవరు కదా!" అని సందేహంగా అడిగాడు రాఘవయ్య.

## కోరిక

నీ హస్తాలే పత్రాలై మురుస్తుంటే
ఆ పత్రంలో నే తడిసి నీ
కౌగిలిలో ఒదిగి నీ ఊపిరి
వేడిలో నిదురించాలని కోరిక

నీ పెదులే విరులై పూస్తుంటే
ఆ విరులే గజనరులై నన్ను
కవ్విస్తుంటే ఆవిరి మాల
నా మెడలో ఉండాలని కోరిక

నీపాటే కోటి రాగాలలో
మీటుతుంటే ఆ రాగాలే
అనురాగమై నా హృదయ
వీణపై మీటాలని కోరిక

నీ వలపుల తలపులలో
నా మేను పులకిస్తుంటే
అవధిలేని ఆనందంతో
ప్రతిక్షణం నీ సమక్షంలో గడపాలని

పద్మ సింహాద్రి

"ఏం లేదుసార్ మా తమ్ముడు ఈ రోజు కొత్తగా రిలీజ్ అవుతున్న సినిమాకి వెళ్లాడు. తిలోత్తమా టాకీసుకి వచ్చింది కదా! దానికి! గోల్డుఫ్లేక్ ప్లేన్ ఉంది ఇమ్మన్నారా!"

"ఎన్ని ఉన్నాయి."

"ఎన్ని కావాలన్సార్" అన్నాడు బయటకు నవ్వుతూ (ఎన్ని దొబ్బుదామని) మనసులో తిట్టుకుంటూ.

"ఓ రెండు ఇయ్యి చాలు, కరువులో అధిక మాసం, సరే నాకూ ఆ థియేటరుకే డ్యూటీ పడ్డాది. అక్కడ మిగిలింది మీ తమ్ముడ్ని అడిగి చూస్కుంటాను." అన్నాడు రాఘవయ్య.

రాంబాబు దగ్గర ఉన్నది అరపేకెట్టే అందులోనుంచి రెండు తీసి ఇచ్చాడు.

అవి తీస్కుని మూర్తి దగ్గరకి వచ్చాడు రాఘవయ్య. వెళ్లిపోతున్న రాఘవయ్యని చూసి "తమ్ముడా! నీకు ముందే చెప్పేను ఇవాళ సినిమాకి వెళ్లకురా అని ఇక చూస్కో! నీవని సెన్సారు బోర్డు దగ్గర పబ్లిక్‌గా బ్లూఫిల్ము వేసిన వాడిలా అయిపోయింది" అని విచారపడ్డాడు రాంబాబు తన తమ్ముడి గురించి.

మూర్తి టైం చూస్కున్నాడు. రాఘవయ్య వచ్చి "పద" అనడంతో కదిలేడు.

"నువ్వు కాలుస్తావా?" అడిగాడు రాఘవయ్య.

"ఎందుకు కాల్చనండీ కాలుస్తాను" అన్నాడు మూర్తి.

"ఆఁ! అదికాదు ప్లెయిన్ గోల్డుఫ్లేకు కాలుస్తావా అని."


రాఘవయ్యకి ఇవ్వడం ఇష్టం లేదని గ్రహించి "మనకి ఏ బ్రాండు అయితేనేటండి, అవసరమైతే కరీంబీడీ కూడా కాలుస్తాం" అన్నాడు మూర్తి ఇన్‌డైరెక్ట్‌గా కొంచెం ఎత్తి పొడుస్తూ.

రాఘవయ్య ఇచ్చాడు. తన జేబులో ఉన్న ఆఖరి అగ్గిపుల్లతో తనది ముట్టించి దానితోనే మూర్తిది కూడా వెలిగించాడు.

రాఘవయ్య సగం వెలిగిన సిగరెట్టుని గట్టిగా దమ్ములాగి గుండెలు నిండా పీల్చుకుని, ఒక నిమిషం ఆగి తరువాత పొగ వదులుతూ, అక్కడే ఉన్న ఓ రిక్షావాడిని పిలిచి బేరమాడేడు.

బేరమాడే తీరుని మూర్తి గమనిస్తున్నాడు అప్పుడు నిర్ధారించుకున్నాడు. "అయ్యో వీడు






గొప్ప నక్కుగాడు, గొప్పగట్టి పిసినారి, గడుసు పిండంరా బాబు వీడ్తో జాగ్రత్తగా మసులు కోవాలి లేకపోతే 'వేశ్యని నమ్ముకొని ఉన్న భార్యని వదులుకున్నట్టు పూర్తిగా గంగలో కాదు మునిస్పాలిటీ డ్రయినేజీలోనే ముంచేస్తాడు మనల్ని వీడు' అని.

రిక్షావాడు రెండుంపావలా అడిగాడు "ఈ మాత్రం దానికే అంతఏంటి! రూపాయిపావలా ఇస్తాను పద" అని ఒప్పించాడు రాఘవయ్య.

'ఆ ఈమాత్రం దూరం నడిచి పోలేక పోయావా' అనుకుంటూ "ఎక్కండి" అన్నాడు రిక్షావాడు.

రిక్షాలోకి ఎక్కి "మూర్తీ రా!" అని రాఘవయ్య పిలిచాడు జవాబు లేదు రెండోసారి పిలిచాడు.

అప్పటికి కాని ఏదో ఆలోచిస్తున్న మూర్తి ఈ లోకంలోకి రాలేదు. ఒక్కసారి ఉలిక్కిపడి, వెళ్లి రిక్షాలో రాఘవయ్య పక్కన మిగిలిన చిన్న పిసరు ఖాళీలోనూ సర్దుకుకూర్చున్నాడు.

అదిగమనించి కొంచెం పక్కకి జరిగేడు రాఘవయ్య.

'ఎంత సర్దుకుంటే మాత్రం ఏం లాభం నాయనా కుక్కతోక వంకర' అనుకున్నాడు మూర్తి.

ఈ కలికాలంలో నిజమైన బట్టవిప్పిన నిజంలా యీసురోమంటూ తొక్కుతున్నాడు రిక్షావాడు. మధ్య మధ్యలో ఏదో గొణుక్కుంటున్నాడు.

నెమ్మదిగా అడిగాడు మూర్తి "ఔనండి, ఆ హోటల్ ఓనరు మనకి పరగడుపునే అరువు ఎలా ఇచ్చాడు?"


తృప్తిగా పీల్చుకుంటున్న దమ్ముని, మధ్యలో ఆపి మూర్తివంక చూసి అన్నాడు రాఘవయ్య "అదే నేనూ ఆలోచిస్తున్నాను ఇంకా నువ్వు ఆ ప్రశ్న అడగలేదు ఏంటా అని" మళ్లీ ఆగి

## గానకోకిల యం.యల్. వసంతకుమారి సంగీత విభావరి

1985 ఏప్రిల్ 9వ తేదీన విజయవాడ వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో జరిగిన, గానకోకిల, పద్మభూషణ ఎమ్.ఎల్. వసంత కుమారి సంగీత కచేరి సంగీతజ్ఞులనూ, రసజ్ఞులనూ ఎంతో అలరించింది. ఈ సభ నాగార్జున సాంస్కృతిక కేంద్రం, సద్గురు సంగీత సభవారు సంయుక్తంగా సమర్పించారు.

"భైరవి", "గంభీర నాట" రాగాలలోని వర్ణాలతో ప్రారంభమైన కచేరి, "కామ వర్ధని" రాగంలో "రామనాథం భజేహం" అనే శ్లోకంతోనూ, "అభేరి" రాగంలో "భజరే మానస" అనే కీర్తనతోనూ నడిచినప్పటికీ — శంకరాభరణ రాగంలో "మనసు స్వాధీనమైన మనుజునకు" అనే త్యాగరాజ కీర్తనతోనే ఆరంభమైనదని చెప్పవచ్చు. ఎందుకంటే సభ్యులందరూ, నిజానికి అక్కడి నుంచే సభను తన్మయత్వంతో ఆనందించడం మొదలు పెట్టారు. ఆ విదుషీమణి శంకరాభరణ రాగ ప్రస్తారం చేస్తూ వుంటే పూర్వపు మహాపండితులైన శ్రీ రాజగోపాలశర్మ, శ్రీ చెంబై వైద్య నాథైయ్యర్ వంటి వారు రసజ్ఞులైన సభికులకు జ్ఞాపకం వచ్చారు.

అరుదైన "నాసికాభూషణం" రాగంలో "మారవైరి రమణి— మంజుభాషిణి" అనే త్యాగరాజ కీర్తన పాడిన వైఖరి ఆవిడ సామర్ధ్యాన్ని తెలియజేస్తుంది. కారణం కొందరు సంగీతజ్ఞులలో ఆ రాగానికి అంత "రంజింప జేయగల రాగం" అని పేరు లేదు. అది పాడే వాళ్ల శక్తిని బట్టి ఉంటుందని ఆవిడ రుజువు చేశారు.



అల్లానే "కిరణావళి" రాగంలో "ఎట్టియోచనలు చేసేవురా" అనే త్యాగరాజుల వారి కీర్తన కూడా.

"షణ్ముఖ ప్రియ" రాగంలో రాగం—తానం—పల్లవి సభికులను బాగా ఆకట్టుకుంది. వయొలిన్ వాయించిన కుమారి కన్యాకుమారిని ప్రత్యేకంగా అభినందించాలి. కచేరి ప్రారంభించి ముగించే వరకూ ఆవిడ మళ్ళీ వయొలిన్ శృతి చేయలేదంటే ఆవిడ లలిత సుకుమారమైన విన్యాసం ఎంతటిదో తెలుస్తోంది. మృదంగం వాయించిన శ్రీ మన్నారుగుడి ఈశ్వరన్ లయ విన్యాసంలో కొద్దిలోనే చిత్ర విచిత్ర గతులను ప్రదర్శించి, "ప్రతిభావంతుడు", "గట్టి వాడు" అని అనిపించుకున్నారు. సహకార గాత్రం నిర్వహించిన శ్రీమతి నిర్మలా శ్రీనివాసన్ గానకోకిలతో గొంతు కలిపి తమ సామర్ధ్యాన్ని నిరూపించుకున్నారు. హిందూస్తానీ రాగ ధోరణిలో (పహాడీ) "సంతోసో నిజ దేశ హమారా" అనే కబీరు భక్తి కీర్తన సభికులు యావన్మందినీ లలిత సంగీత ధోరణిలో ఆనంద పరవశులను చేసింది. "ఫరజ్ తిల్లాన"తో ముగిసిన ఈ సంగీత సభ విజయవాడ సంగీత రసజ్ఞులకు చిరకాలం గుర్తుంచుకోదగిన మధురానుభూతిని కలిగించింది.

సభా ప్రారంభంలో డాక్టర్ చివుకుల సుందర రామశర్మ, కార్యదర్శి: నాగార్జున సాంస్కృతిక కేంద్రం, విజయవాడ — శ్రీమతి ఎమ్.ఎల్. వసంతకుమారి బృందాన్ని ఆహ్వానిస్తూ సభికులకు పరిచయం చేశారు. సభాంతంలో డాక్టర్ టి. శ్రీనివాసన్, అధ్యక్షులు: నాగార్జున సాంస్కృతిక కేంద్రం, విజయవాడ— శ్రీమతి ఎమ్.ఎల్. వసంత కుమారి మెమెంటో అందజేశారు.

విపాశా

## తరంగాలు

కడుపు పండు కొని కనిన కొడుకు పోయి
నేల బడి యేడ్చు తల్లి కన్నీటి ఒడి వి
ధాత నిలుపు నా భగభగ దగ్ధ మగుట
కాంచి తని విధాతయిపుడు కండోలేడో

—కొత్తపల్లి సత్య శ్రీమన్నారాయణ


సమ్ములాగినోట్లో నుంచి సగంపొగను ఊది సగం ముక్కులోనుంచి వదిలాడు.

"రోజూ ఆ హోటల్‌లో రాత్రి గేంబ్లింగ్ ఆడుతారు. అదీగాక రాంబాబు ఎగస్పార్టీ అప్పుడు కేసు బనాయించి నెలరోజులు స్టేషన్లో మూయించేసేను."

"ఎందుకండీ."

"ఓ రోజు జయమాలినీ నృత్యంలాగ మహా సవత్తరంగా జోరుగా గేంబ్లింగ్ జరుగుతున్నది. అందులో చాలామంది మన రాంబాబు తాలూకానే, వరసకి మనవాడికి అది సైడు బిజినెస్‌లాంటిది. అందులో మనవాడి తాలూకా వాడు ఒకడు దొంగ ఆట ఆడుతూ ఎగస్పార్టీ వాడికి దొరికిపోయాడు. ఆ ఎగస్పార్టీవాడు రెచ్చిపోయి కాలరు పట్టుకుని నాలుగు గుంజులు గుంజేసేడు. మన తాలూకావాడు ఏం తక్కువ వాడు అనుకున్నావా, నిజానికి తప్పు చేసిన వాడికే పౌరుషం ఎక్కువ-యిద్దరికి యిద్దరూ దిత్తుగా కొట్టేసుకున్నారు. మన పార్టీ వాడ్ని మన తాలూకా వాడిని, ఎగస్పార్టీ వాడ్ని వాడి పార్టీవాళ్లు విడదీసి ఏంజరిగిందని అడిగేరు. ఎగస్పార్టీ వాడు జరిగింది చెప్పి ఓడిపోయిన సొమ్ము యిమ్మని అడిగాడు. అసలకి మనవాడు చేసిన ఘనకార్యం మనవాళ్లకు తెలుసు, అసలు తిరకాసు ఏంటంటే మనవాడి తాలూకా ఆటని ఎగస్పార్టీ వాడు ఒక్కడే తప్ప వాళ్ల పార్టీవాళ్లు ఎవ్వరూ చూడలేదు. అదిమనవాళ్లకి తెలుసు అందుకని మనవాళ్లు దబాయించేసేరు. యిరువురు అరగం టసేపు ఘర్షణ పడిన తరువాత రాజీ కుదిరి మళ్లా ఆట మొదలు పెట్టేసేరు."

ఇది జరిగిన మూడ్రోజుల తరువాత రాంబాబు నాతో చెప్పేడు. చెప్పిన రెండ్రోజులు తరువాత ఏదో సారాతాగి గొడవ చేసేడని చెప్పి. ఇంకో రెండు కేసులు, మోపి-మొత్తానికి నెల రోజులు మూయించేసేను ఆ ఎగస్పార్టీ వాడిని. దాంతో రాంబాబు మరికాస్త సన్నిహితుడై ఆ రోజు ఓ ఫుల్‌బాటిల్ చదివించుకున్నాడు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఇలాగ అన్న మాట."




అదీ అసలు సంగతి అని జరిగింది వివరించి ఆఖరుకి వచ్చిన సిగరెట్టుని రెండు పుల్లులు లాగి విసిరేసేడు, మళ్లా ఇద్దరి మధ్యా మౌనం తాండవించింది.

వాళ్ల మౌనానికి భంగంగా రిక్షా వాడి ముసలి బ్రేకులురోత చప్పుడుకి ఈ లోకంలోకి వచ్చారు. అప్పటికి 7.15 దాటి అయిదు నిముషాలు అయ్యింది. అది 'క్రేజ్ హీరో' చిత్రం అవ్వడం వలన జనం కిక్కిరిసి ఉన్నారు. రాఘవయ్య మూర్తిని రిక్షాలోనే ఉండమని లోపలికి పోయాడు. తిలోత్తమా 70m.m a/c అని ఇంగ్లీషులో ఉన్న ఆపెద్ద పెద్ద అక్షరాల మీద ఉదయపుసూర్య కాంతులు పడి వింత వింత రంగులతో అదోలా తళ తళ లాడుతున్నాయి. థియేటరుకి మెయిన్ రోడ్డు వైపు ముఖద్వారం. మిగతాగేట్లు మాత్రం థియేటరుకి ఆనుకుని వున్న వీధిలో ఉన్నాయి. గేట్లకి ఎదురుగా "టీ" దుకాణాలు, కిల్లీ కొట్లు ఉన్నాయి. బుకింగ్ దగ్గర ఇనపగొట్టాలు లేక పోవటంవలన జనాలు నిలుచోలేక పడిపోలేక నానా అవస్థలూ పడుతున్నారు. కొంతమంది సినిమా "స్టిల్స్" చూస్తున్నారు. హాల్‌చుట్టూ నాలుగు అడుగుల ఎత్తుగోడ-దాని మీద వరసగా యినుముతో చేసిన మొనదేలిన సూదులతో ఉన్న బాణాలు నిలువుగా గోడలోకి అతుక్కుని ఉన్నాయి.

సినిమాహాలుకి వేసిన రంగులను, అందాలను లోటుపాట్లను చూస్తూ కూర్చున్నాడు మూర్తి. తరువాత రాఘవయ్య ఇంకా రాలేదేంటా అని గేట్లవైపు చూస్తూ రిక్షాదిగాడు. అప్పుడే చుట్ట వెలిగించుకుని వచ్చాడు రిక్షావాడు. మూర్తి రిక్షా దిగడం చూసి దగ్గరకు వచ్చాడు. అదిగమనించి "ఇంకా రాలేదేంటా" అని మనసులో అనుకుంటున్నట్టు బైటకి అన్నాడు రిక్షావాడికి వినపడేలాగ. వెంటనే రిక్షావాడి నుదురు ముడతలు పడింది. తనలోతను ఏదో గొణుక్కుంటూ గేట్లవైపు చూసాడు. అప్పుడే రాఘవయ్య బయటకి వస్తున్నాడు. రిక్షా దగ్గరకి వచ్చి రిక్షావాడికి డబ్బులు ఇచ్చేసాడు. రాఘవయ్య, మూర్తి థియేటరు వైపు అడుగులు వేసుకుంటూ వెళ్లిపోయారు. రిక్షావాడు ఇద్దర్ని తిట్టుకుంటూ, రిక్షాని ఒక వారకి తీసి ఆపి అప్పుడే తెరిచిన టీ కొట్టు వైపు వెళ్లిపోయాడు.

మూర్తిని డైరెక్టుగా ఆఫీసురూంలోకి తీసుకు పోయాడు రాఘవయ్య. ఏ.సి.రూం కావటం

# కాలమ్‌వాటనికథ

సుధాకర్ ఒక కాలేజి లెక్చరర్. అధునాతన పద్ధతుల్లో విద్యాబోధన చెయ్యాలనేది అతని జీవితాశయం. అమెరికా-జపాన్ వంటి విదేశాలలో కళాశాలల్లోనూ విశ్వవిద్యాలయాల్లోనూ పాఠాలు చెప్పడం-విద్యార్థులకు ప్రశ్నలు వెయ్యడం వాళ్ల తప్పు చెబితే కరక్టు చెప్పేందుకు సహాయం పడడం-పరీక్షలు నిర్వహించడం. పేపర్లు దిద్దడం వంటి పనులన్నీ కంప్యూటర్లే నిర్వహిస్తూండగా- మనదేశంలో పాతరాతియుగంలోలా ఇంకా క్లాసు కు వెళ్లడం-రోజూనోరు నొప్పిపుట్టేలా పాఠాలు చెప్పడం-విద్యార్థుల్ని కంట్రోలుచెయ్యడం-ఓహ్ ఇదంతా ఓ ట్రాష్! ఓ హెల్.

వైజ్ఞానిక పరంగా మనదేశం అంత పురోభివృద్ధి సాధించక పోయినా మనమూ మనపరిథిలో




ఆధునిక పద్ధతుల్లో విద్యాబోధన చెయ్యవచ్చు అన్న నిశ్చయానికొచ్చాడు సుధాకర్. ఆ మరునాడే తన ఆలోచన అమలుపరిచాడు.

క్లాసులో చెప్పవలసిన మూడు గంటల లెక్చర్ తన నేషనల్ పేనాసోనిక్ టేపురికార్డరు మీద రికార్డు చేశాడు. టేపురికార్డరు తీసుకువచ్చి క్లాసు రూంలో ఆన్ చేశాడు. ధారావాహికలా సాగిపోతోంది తన లెక్చర్. అతని మనసెంతో తేలిగ్గా వుందిప్పుడు. విజిల్ వేసుకుంటూ కాలేజీ నించి బయటపడ్డాడు. విక్రమ్‌లో విడియో పిక్చర్ 'వండర్ వరల్డ్' చూశాడు. డాల్ఫిన్‌లో లంచ్ తీసుకున్నాడు.

హుషారుగా కాలేజీకి బయలుదేరాడు.

క్లాసురూంలోకి అడుగుపెట్టి అక్కడి దృశ్యం చూసి అవాక్కయిపోయాడు.

అక్కడ విద్యార్థులకు బదులుగా చాలా టేప్ రికార్డర్స్ తన లెక్చర్ని రికార్డు చేస్తున్నాయి.

అంగర శ్రీదేవి,
విశాఖపట్నం

చేత అక్కడ చల్లగాఉంది.

రివాల్వింగ్ కుర్చీలో కూర్చుని ఏదో ఫైలు తిరగేస్తున్నాడు ఒక ఆసామీ లోపలకు వచ్చిన ఆకారాలను చూడగానే ఫైలు మూసి, సోఫాలో కూర్చోమన్నాడు.

"గుడ్ మార్నింగ్ సార్! ఇంకా మావాళ్లు ఎవరూ రాలేదా" అని అడుగుతూ చూపించిన సోఫాలో కూర్చున్నాడు రాఘవయ్య.

"ఇంకా ఎవరూ రాలేదు, మీరే మొదట" అంటూ మూర్తివైపు చూసి "కొత్తగా వచ్చినట్టున్నారు." అన్నాడు అతను.

"అవునండీ" అన్నాడు మూర్తి.

"సరే! వాళ్లు వచ్చేదాకా మీరు కాస్త జనాల్ని కంట్రోలు చెయ్యండి" అన్నాడు అతను.

"వస్తామండీ" అని బయటకి వచ్చారు ఇద్దరూ...

"ఈయనే థియేటరు ప్రొప్రయిటరు" అన్నాడు మూర్తితో రాఘవయ్య.

"ఓహో" అన్నాడు మూర్తి.

"రాత్రిళ్లు ఇంటికి వెళ్లడు, తప్ప తాగేసి రాత్రిళ్లు నానా హంగామా చేసేస్తాడు, వర్కర్స్‌ని కొట్టేస్తాడు. బోలెడంత డబ్బు, ఇద్దరే పిల్లలు, ఆ యిద్దరూ ఆడపిల్లలే, ఒక్కర్తికి పెళ్లి అయిపోయింది. మరొకర్తి ఉంది. దాని సంగతి తెలీదు." అని మూర్తికి, అడగక పోయినా ప్రొప్రయిటరు గురించి వివరించేసాడు రాఘవయ్య.

"వాడు", "అది" అనే ఏకవచన ప్రయోగానికి ఆ ప్రొప్రయిటరు ఎంత పబ్లిసిటీ చెందాడో ఊహించాడు మూర్తి.

ఇద్దరూ లోపల్నించి బయటకు వచ్చారు.

జనాలు లైన్‌లో తోసుకుంటున్నారు. కొందరు అరుస్తున్నారు. మరి కొందరు అంత రష్‌లోకుమ్ము కుంటూ తొక్కుకుంటూ టిక్కెట్టు కోసం కష్టపడలేక, మొదటిసారి కావడంతో లైన్‌లో నిల్చోలేక బయటకి వచ్చేస్తున్నారు. ఛాన్సు దొరికితే చాలు ఆ లైన్‌లోకి దూరి పోదాం అని మరికొందరు ఎదురుచూస్తున్నారు.

అవన్నీ పట్టించుకోలేదు రాఘవయ్య పొడుగ్గా తెల్లగా ఉన్న సుమారు ఒక పాతికేళ్ల యువకుడిని లైన్‌లోనించి తీసుకొచ్చాడు.

"ఈడే మన రాంబాబు తమ్ముడు మురళి." అని మూర్తికి పరిచయం చేసాడు.

"ఈడే" అన్న సంబోధనకు ముఖం అదోలా పెట్టుకుని "నమస్కారమండీ" అన్నాడు మురళి.

"ఏంచేస్తున్నావోయ్" అని మూర్తి అడిగాడు.

"బీకామ్ చదువుతున్నానండి" అన్నాడు మురళి.

"ఉదయాన్నే ఎవరి మొహం చూసేవు నాయనా" అని మనసులో అనుకున్నాడు మూర్తి.

రాఘవయ్య అందుకోవటంతో ఇక అప్పటికే వాళ్ల యిద్దరి సంభాషణకి ఆటంకం ఏర్పడింది.

"సరే టిక్కెట్లు ఇచ్చే వేళకి నేను నిన్ను కలుస్తాను, నాకు కనపడు!!" అన్నాడు రాఘవయ్య.

"సరే" అని "వస్తానండి" అంటూ మూర్తికి చెప్పి వెళ్లిపోయాడు రాంబాబు తమ్ముడు మురళి.

కొంచంసేపటికి మిగిలిన బందోబస్తు వచ్చింది. అందరూ ఆఫీసులోకి వెళ్లి బయటకు వచ్చారు. తరువాత రంగంలోకి దిగిపోయారు. రాఘవయ్య, మూర్తి వేరు వేరుగా అయిపోయారు.

తొమ్మిదీ నలభైఅయిదు నిమిషాలకు సినిమా మొదలుపెట్టాలి గంట ముందుగా టిక్కెట్లు ఇస్తారు. సమయం మెల్లిగా ఆ గంట ముందుకి దగ్గరవుతున్నాది. క్రమంగా జనాలు కూడా పెరిగిపోయారు...

తొమ్మిదికి ఇంకా పదినిమిషాలున్న దనగా టిక్కెట్లు యివ్వడం మొదలు పెట్టారు. జనాలలో కలవరం మొదలయింది. మరొక అరగంటలో హౌస్‌ఫుల్ అయిపోయింది.

హోరుమన్న సముద్రఘోషలాగ టిక్కెట్లుదొరకని జనాలు నిరుత్సాహంగా నిట్టూర్చారు. బెల్లం మీద పట్టిన చీమల్ని ఒక్కసారి దులిపినట్టు బుకింగులు దగ్గరనుంచి జనాలు బిలబిలమంటూ వచ్చేస్తున్నారు.

తొమ్మిది ఇరవైఐదుకి మురళి థియేటరుకి వచ్చారు ఆహారంకోసం వెతికే డేగలాగ అతని కళ్లు రాఘవయ్య కోసం వెతికాయి.

థియేటరు లోపలినుంచి ఇంకో పోలీస్‌తో ఏదో మాట్లాడుతూ బయటకు వస్తున్నాడు రాఘవయ్య.

(ఇంకా ఉంది)